ప్రకాశం జిల్లా తేది:29.05.2022

పోలీస్ చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ & గేమ్స్ కోచింగ్ క్యాంపు

ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు.
చిన్నారులు వారి బాల్య దశ నుండే బంగారు భవిత వైపు అడుగులు వెయ్యాలి ఎస్పీ గారు

అలరించిన చిన్నారుల ఆటా పాట...

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ & గేమ్స్ కోచింగ్ క్యాంపు ముగింపు వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు జిల్లా ఎస్పీ గారు ముఖ్య అథితిగా హాజరైనారు.

చిన్నారులు పేపర్ మరియు ప్లాస్టిక్ లతో తయారు చేసిన వివిధ కళాకృతులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ఆసక్తిగా తిలకించారు ముగింపు వేడుకల సందర్భంగా చిన్నారులకు టగ్ ఆఫ్ వార్, రన్నింగ్, జంపింగ్ ఆఫ్ కోన్స్ గేమ్స్ ను జిల్లా ఎస్పీ గారి సమక్షంలో నిర్వహించారు. అనంతరం చిన్నారులు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ క్యాంపు ఎస్పీ గారు మాట్లాడుతూ మే 2 నుండి మే 31 వరకు ఈ చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ నిర్వహించటం జరిగిందని, ఈ సమ్మర్ క్యాంపులో చిన్నారులకు ఆహ్లాదకరమైన క్రీడా వాతావరణంలో వివిధ రకాల టీమ్ స్పోర్ట్స్, వ్యక్తిగత క్రీడలు, టీమ్ బిల్డింగ్ గేమ్‌లు, ఫిట్‌నెస్ మరియు ఇతర ఫిజికల్ ఎడ్యుకేషన్ యాక్టివిటీలను నిపుణులచే కోచ్ ఇవ్వటం జరిగినదని, చిన్నారుల్లో లెర్నింగ్ స్కిల్స్ పెంచేలా పలు వినూత్నమైన ఇండోర్ ఈవెంట్స్ ను కూడా నిర్వహించామని తెలిపారు.

దాదాపు నెల రోజుల పాటు వారికి ఎన్నో వినోదభరితమైన, విజ్ఞానపరమైన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో చిన్నారులు కమ్యూనికేషన్ స్కిల్స్, డెసిషన్ మేకింగ్ స్కిల్స్, నాయకత్వ నైపుణ్యాలను, సామాజిక నైపుణ్యాలు మెరుగుపరుచుకున్నారని, వారిలో స్నేహభావం, సృజనాత్మకత టీమ్ వర్క్ వంటి లక్షణాలు ఏర్పడ్డాయని, వారి ఆత్మవిశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు.

చిన్నారులు క్రమశిక్షణతో మెలగాలని, నిత్యము నేర్చుకునే తత్వాన్ని పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల, గురువుల మాటలు చక్కగా వింటూ బాగా చదువుకోని ఉన్నత శిఖిరాలకు చేరుకోవాలని ఎస్పీ గారు సూచించారు.

చివరిగా వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు ఎస్పీ గారు మెమెంటోస్ మరియు సర్టిఫికెట్స్ అందచేసినారు. చిల్డ్రన్ సమ్మర్ స్పోర్ట్స్ & గేమ్స్ కోచింగ్ క్యాంపు ను ఫలితావంతంగా, విజయవంతంగా నిర్వహించడంలో కృషిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది మరియు కోచ్ లను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు గారు, ఎస్బి డీఎస్పీ బి. మరియదాసు గారు, ట్రాఫిక్ డిఎస్పీ పి. మల్లికార్జున, ఆర్ డిఎస్పీ రాఘవేంద్రరావు, RI లు శ్రీహరి రెడ్డి, హరి బాబు, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







